


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 7 అక్టోబర్ 2025 9 పేజీలు





# "స్థానిక" ఎన్నికల్లో "ఆశావాహుల" ఊగిసలా(ఆ)ట

- కోర్టు తీర్పు పైనే రాజకీయ నాయకుల భవితవ్యం.
- కుల సంఘాల వారిగా ఆశావాహుల రహస్య మంతనాలు..

సూర్య రామడుగు

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అంతా సిద్ధం చేసింది. మరో పక్క ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఎన్నికలకు సంబంధించిన మొదటి దఫా శిక్షణ కార్యక్రమాలను కూడా పూర్తిచేసింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో గత నెల 27న హైదరాబాద్ కు చెందిన ఓ వ్యక్తి ఈ ఉత్తర్వుల జీవోను కొట్టివేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గ్రామాలలో ఇప్పటికే గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యులు మండల జిల్లా ప్రాదేశిక సభ్యుల ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్లను ఇప్పటికే అధికారులు ప్రకటించారు. దీంతో ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చేస్తామని ఉత్తర్వులు జారీ చేయడంతో స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే ఎస్సీ, ఎస్టీ బీసీలకు అభ్యర్థులకు కొన్ని స్థానాల్లో తమకు అనుకూలంగా రిజర్వేషన్ అమలవుతుందని సంతోషపడ్డారు.. కానీ జీవో జారీ చేసిన మరుసటి రోజే హైకోర్టులో ఈ జీవోను కొట్టివేయాలని ప్రభుత్వంపై పిటిషన్ దాఖలు చేయడంతో ఒక్కసారిగా స్థానికంగా పోటీ చేసే ఆశావాహుల అభ్యర్థుల గుండెలు ఆగిపోయినంతపనైంది.




2లో

# పీహెచ్‌సీలను పరిశుభ్రంగా ఉంచాలి..

- అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఉద్యమంలా ఔషధ మొక్కలు నాటాలి..
- సాధారణ ప్రసవాలు పెంచేలా ప్రత్యేక చర్యలు తీసుకోండి..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..
- తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన..
- వార్డు ల్యాబ్ మెడికల్ స్టోర్ తనిఖీ

సూర్య తిమ్మాపూర్

జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఇందుకు వైద్యాధికారులు సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రభుత్వ దవాఖానలను ఆదరిస్తారని పేర్కొన్నారు. సోమవారం తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. వార్డు, ల్యాబ్, మెడికల్ స్టోర్స్, (మిగతా 2లో)



## నేతన్నల సంక్షేమానికి
# రాష్ట్ర ప్రభుత్వ కృషి

- పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క
- మహిళా సంఘాల సభ్యులకు త్వరలోనే ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ
- సిరిసిల్లలో ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి పరిశీలించిన మంత్రి

సూర్య రాజన్న సిరిసిల్ల

2లో





# "స్థానిక" ఎన్నికల్లో "ఆశావాహుల" ఊగిసలా(ఆ)ట

**సూర్య రామడుగు**

మరో పక్క రాష్ట్ర హైకోర్టులో ఈనెల 8న 42 శాతం చట్ట సవరణ బిల్లురిజర్వేషన్ విధానంపై తీర్పు వెలువడనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఎన్నికల నిర్వహణపై ఆచితూచి అడుగులు వేస్తుంది. ఏది ఏమైనా స్థానిక ఎన్నికల నగారా మోగుతుందని ఇప్పటికే ఆశావాహుల అభ్యర్థులు దసరా పండుగ ముందు నుండే కుల సంఘాల వారిగా చొప్పదండి నియోజకవర్గంలోని రామడుగు గంగాధర చొప్పదండి కొడిమ్యాల మల్యాల బోయినపల్లి మండలాలలోని అన్ని గ్రామాలలోప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తూ తమ మద్దతు ఇవ్వాలని వేడుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇంతే కాకుండా కొన్ని గ్రామాలలో ఎన్నికల్లో తమను గెలిపిస్తే కుల సంఘాలకు భవనాలు నిర్మిస్తామని గ్రామాలలో ఏదో ఒక రూపంలో అభివృద్ధి చేస్తామని ఇప్పటికే హామీల వర్షం ప్రజలకు ఆశావాహుల అభ్యర్థులు గుప్పిస్తున్నారు. ఇంకో కొంతమంది ఆశావాహుల అభ్యర్థులు అయితే యూత్ కుల సంఘాల సభ్యుల వారిగా విందు కార్యక్రమాలను ఏర్పాట్లు చేస్తున్నారు. ఏది ఏమైనా ఎన్నికల నగారా నోటిఫికేషన్ ఎలాగూ వస్తుందనే ప్రచారంతో ఎవరికి వారు చాప కింద నీరులా ప్రచారాన్ని వేగవంతంచేసుకుంటున్నారు. దీంతో చొప్పదండి నియోజకవర్గం లో రామడుగు గంగాధర చొప్పదండి కొడిమ్యాల మల్యాల బోయినపల్లి మండలాలలోని అన్ని గ్రామాలలోస్థానిక ఎన్నికల ప్రచార వేడి మొదలైంది...

# పీహెచ్ సీలను పరిశుభ్రంగా ఉంచాలి..

*(మొదటి పేజీ తరువాయి)*

ప్రసూతి గది తదితర విభాగాలను పరిశీలించారు. ఇక్కడికి వచ్చిన రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణీ మాతా శిశు సంరక్షణ కార్డును పరిశీలించి టీకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఔషధ గుణాలున్న మొక్కలను ఉద్యమంలా నాటాలని వైద్యాధికారులను నాటాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుభ్రం చేయించాలని, ఎక్కడ చెత్తాచెదారం లేకుండా చూడాలని సూచించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఔషధ గుణాలున్న మొక్కలను నాటించాలని సూచించారు. సాధారణ ప్రసవాల ప్రాధాన్యతను గర్భిణీలకు వివరించాలని,



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పెద్ద సంఖ్యలో ప్రసవాలను పెంచాలని ఆదేశించారు.

**- పాఠశాలల్లో మరిన్ని గ్రంథాలయాలు ఏర్పాటు చేయండి..**

**రామకృష్ణ కాలనీలో రీడింగ్ రూమ్ బాగుందన్న కలెక్టర్..**

అన్ని పాఠశాలల్లోనూ బుధవారం బోధన కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఐదవ తరగతి విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠం చదివించారు. రెండవ తరగతి విద్యార్థుల కోసం అవసరమైన ఫర్నిచర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న చిన్నారులతో ముచ్చటించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో బుధవారం బోధన తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. రామకృష్ణాపూర్ పాఠశాలలోని రీడింగ్ రూమ్ ఆకట్టుకుంటుందని, మరిన్ని పాఠశాలల్లో ఇదే మాదిరిగా గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సనా, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో సురేందర్, ఎంఈఓ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ ప్రిసిల్లా పాల్గొన్నారు.

# నేతన్నల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వ కృషి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

నేతన్నల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మంత్రి సీతక్క పర్యటించారు.సిరిసిల్ల పట్టణంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా నేత కార్మికులు నేసిన చీరలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కేకే మహేందర్ రెడ్డి తో కలిసి మంత్రి సీతక్క పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. చీరలు నేసే విధానం దగ్గరుండి పరిశీలించి,కార్మికుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాల సభ్యులకు త్వరలోనే పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆదేశాలతో నేతన్నలకు ఉపాధి కల్పించేందుకు 64 లక్షల చీరల ఆర్డర్ ఇచ్చామని వెల్లడించారు.ప్రభుత్వ ఆర్డర్ తో నేతన్నల



సుఖసంతోషాలను స్వయంగా చూడటం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో నేతన్నలకు మరిన్ని ఆర్డర్లు ఇస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఇప్పటికే నేత కార్మికుల సంక్షేమం కోసం నేతన్నలకు ఉపయోగ పడే యరన్ డిపో 50 కోట్లతో వేములవాడలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం పెట్టిన నేతన్నల బకాయిలు ప్రజా ప్రభుత్వంలో తీర్చడం జరిగిందని, వారికి నిరంతరం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. కోటి మంది మహిళను కోటీశ్వరులను చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారన్న మంత్రి, అందుకోసం ఇప్పటికే మహిళలకు పెట్రోల్ బంకులు,సోలార్ ప్లాంట్ ,ఆర్టీసీ బస్సులు,బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.మహిళా సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాలు,ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మహిళలకు ఆదాయాన్ని సమకూర్చడం కోసం ప్రభుత్వం అనేక ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందని ఆమె వివరించారు. మహిళా సంఘాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని,మహిళా సంఘాల సభ్యులకు ఏక రూప దుస్తులను పంపిణీ చేస్తామన్నారు. మంత్రి సీతక్క వెంట చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ తోపాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగీతం శ్రీనివాస్, గడ్డం నరసయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, కోడం అమర్, ఆకునూరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జాగృతిలో చేరికలు



**సూర్య కరీంనగర్**

కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ జాగృతిలో బిసి కుల సంఘాల నాయకులు శ్రీరాముల రమేష్, గర్షకుర్తి విద్యాసాగర్, కొత్వాల అంజనేయులు తదితరులను జిల్లా జాగృతి అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ కండువ కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ కవితక్క నాయకత్వంలో తెలంగాణ జాగృతిని కరీంనగర్ జిల్లాలో బలోపేతం చేయడం జరుగుతుందని మన సంస్కృతి, సంప్రదాయాలు, మన అస్తిత్వాన్ని కాపాడటం కోసం నిరంతరం జాగృతి కృషి చేస్తుందని వారు అన్నారు. తెలంగాణ ప్రజలకు సేవా చేయటమే లక్ష్యంగా కవితక్క జాగృతిని స్థాపించిందని ఇప్పుడు జాగృతిని, అనుబంధ సంఘాలను బలోపేతం చెయ్యటమే లక్ష్యంగా పని చేస్తాం అన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమానికి కృషి

**సూర్య, హుజురాబాద్**



ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని లియాఫీ హుజురాబాద్ అధ్యక్షుడు మోకిరాల సంపత్ రావు అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని దర్శిని ఫంక్షన్ హాల్ లో లియాఫీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఇటీవల జరిగిన ఎల్ఐసి ఏజెంట్ల ఎన్నికల్లో గెలుపొందిన నాయకులందరూ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమానికి లియాఫీ ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అదే విధంగా లియాఫీ పోరాట ఫలితంగానే ఇటీవల కేంద్ర ప్రభుత్వం పాలసీల పై జీఎస్టీ రద్దు చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మునగాల సమ్మారావు, కోశాధికారి గంట సంపత్, మీడియా ఆర్గనైజర్లుగా కుడుతాడి బాపురావు, పంజాల తిరుపతి, సత్యరాజ్, బత్తుల రాజలింగం, ఉపాధ్యక్షులుగా, జాయింట్ సెక్రెటరీలుగా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా, అడ్వైజర్లుగా, మహిళా విభాగం ఆర్గనైజర్ లుగా మాటికె స్వప్న, ఆకుల లలిత, ఇంద్రాదేవి, మల్లీశ్వరి, స్వరూప, మంజుల, శ్రీలత పాల్గొన్నారు.

## వీణవంక బిజెవైఎం మాజీ మండల అధ్యక్షుడు రాజీనామా

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు, బిజెవైఎం మాజీ మండల అధ్యక్షుడు మోటం విష్ణుమూర్తి పార్టీకి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో బిజెపి క్రియాశీల సభ్యత్వానికి, పార్టీకి రాజీనామా చేసినట్లు ఆయన చెప్పారు. రాజీనామా పత్రాన్ని బిజెపి వీణవంక మండల అధ్యక్షుడికి అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ 2001 వ సంవత్సరంలో రాజకీయంలో ప్రవేశించడం జరిగిందని, 2019లో ఇల్లంతకుంట దేవాలయ ధర్మకర్తగా పని చేశానని, అలాగే 2021లో బిజెవైఎంలో చేరి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డానని తెలిపారు. తనను గుర్తించి ఎన్నో పదవులు అందజేశారని, నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. నా రాజీనామా వ్యక్తిగత కారణాల వల్ల చేస్తున్నానని ఆయన తెలిపారు.

## దళితుల పై అనుచిత వ్యాఖ్యలు మంత్రి పొన్నంకు తగదు

**సూర్య, హుజురాబాద్**




దళిత మంత్రి అడ్లూరి విజయ్ కుమార్‌పై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మారేపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ... మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పట్ల అనుచిత వాక్యాలు మాట్లాడడం సరికాదని, ఇంతే కాకుండా మాదిగ సామాజిక వర్గాన్ని కించపరిచే విధంగా మాట్లాడినందుకు 24 గంటలలో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టి బొమ్మను దహనం చేస్తామని, ఆయన ఇంటిని ముట్టడిస్తాం అని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవునూరి రవీందర్, మోలుగురి అశోక్, కాలువ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

**సూర్య, వీణవంక**

స్థానిక సంస్థల నోటిఫికేషన్ దగ్గరికొస్తున్న కొద్ది హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ కనిపిస్తుంది. ఓ వైపు ఎన్నికలకు క్యాడర్ ను సమాయత్తం చేస్తూనే, క్యాడర్ లో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారు. వీణవంక మండలంలో ఘన్ముకుల, మామిడాల పల్లి గ్రామాల నుండి బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నుండి పెద్ద ఎత్తున పలువురు నాయకులు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు, రాబోయే రోజుల్లో ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తామని, వీణవంక మండలం నుండి ఎక్కువ మెజారిటీ స్థానాలు అందిస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీణవంక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# కుక్కలు స్వైర విహారం

## - భయాందోళనలో పట్టణ ప్రజలు - పట్టించుకోని సంబంధిత అధికారులు

**సూర్య, ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి.పశువులు,మనుషుపై దాడి చేసి, ప్రాణాపాయ స్థితిని కలుగజేస్తున్నాయి. రాత్రి వేళల్లో జనంపై ఎగబడుతున్నాయి. ద్విచక్ర వాహనచోదకులు భయాందోళన చెందుతున్నారు. పట్టణ ప్రాంతాల్లోని మురికివాడలు, శివారు కాలనీల్లో వీధి కుక్కలు రెచ్చిపోతున్నాయి. చిన్న పిల్లలను అదను చూసి వారి చేతుల్లోని ఆహారం, చిరుతిళ్ళు లాగేసుకుంటున్నాయి. అవి కూడా అందకుంటే వెంటపడి కరుస్తున్నాయి.

**- రోడ్లపై వేసిన జంతు వ్యర్థాలకు రుచి మరిగి...**

ముస్తాబాద్ పట్టణంలో మాంసం అమ్మే దుకాణాదారులు మాంసం వ్యర్థ పదార్థాలను రోడ్లపైనే విచ్చలవిడిగా పడేస్తున్నారు. ఆ వ్యర్థాలకు రుచి మరిగి కుక్కలు రోడ్లపైనే విచ్చలవిడిగా, గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి. రాత్రి వేళలో పాదాచార్యులను, వాహనచోదకులను వదలడం లేదు. కొన్నిచోట్ల వాహనాలకు అడ్డు తగులుతున్నాయి. కొన్ని సందర్భాలలో వాహనాచోదకులు క్రిందపడి మృత్యు వాత పడుతున్నారు.

**- పట్టించుకోని యంత్రాంగం...**

పట్టణంలో ఊరి కుక్కల సంచారం పెరిగింది. ఎళ్ల తరబడి వీటిని అరి కట్టేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ప్రజలకు ప్రాణాపాయంగా మారిన కుక్కలను పట్టించి అడవుల్లోకి వదిలివేయడం లేదు. పట్టణంలో వందల సంఖ్యలో శునకాల సంచారం ఉంది. ప్రజలు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తే సాధారణ విషయంగా పరిగణించి దాటవేస్తున్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులు అన్ని స్థానాలు గెలవాలి

**- సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి**

**సూర్య గంభీరావుపేట**



స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అన్ని స్థానాల్లో గెలవాలని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సమన్యాయం చేసే విధంగా 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ గెలుపే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అధిష్టానం ఎవరికీ టిక్కెట్లు కేటాయించిన ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కష్టపడి అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కలింగ మర్ధన పొన్న వాహనాలపై ఊరేగిన స్వామివారు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలోనవాహ్నిక ఏకకుండాత్మక వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు రెండు వాహనాలపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చాడు.శ్రీశాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కన్నుల పండువగా జరుగుతున్నాయి.సిరిసిల్ల వెంకన్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు ఉదయం స్వామివారు కలింగ మర్దనం,రాత్రి పొన్న వాహనంపై పూరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు.దేవస్థానంలో వేద పండితులు సమక్షంలో ఆరాధన సేవా కాలం నిత్య పూర్ణాహుతి నివేదన నిర్వహించి అనంతరం ఆ వైకుంఠ వాసుని కళింగ మర్దనం వాహనంపై ప్రతిష్టించి దేవాలయ మాడ వీధుల గుండా డప్పు చప్పులతో ఊరేగించారు. రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పోన్న వాహనంపై స్వామివారిని ప్రతిష్టించి మాడవీధుల గుండా ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు.గోవింద నామస్మరణల మధ్య భక్తులు రతాన్ని లాగుతూ ముందుకు సాగారు.

## భూ ఆక్రమణదారులపై చర్యలు చేపట్టాలంటు నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**



కొత్తచెరువు నాలాల, రహదారి ఆక్రమణలపై ఏఐఎస్టియు న్యూ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో సిరిసిల్ల మున్సిపల్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్టియు న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సోమిశెట్టి దశరథం మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలోని విద్యానగర్ నుండి తాడూరు వెళ్లే దారిలో సర్వేనెంబర్ 526లో 1984 అప్పటి సిరిసిల్ల గ్రామపంచాయతీ పరిధిలో రేపాక నరసయ్య,అతని సోదరులు ఆరు ఎకరాల 21 గుంటల స్థలాన్ని లేఅవుట్ వెంచర్ గా చేసి గ్రామ పంచాయతీకి లేఔట్ స్థలాన్ని వదిలి విద్యానగర్ నుండి తాడూరు వెళ్లే దారిని 33.6 ఫీట్ల రహదారికి లేఅవుట్ వదిలారు.ఇట్టి రహదారిని కబ్జా చేస్తూ బిల్డింగ్ కడుతున్నారని సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేయగా ఇప్పటివరకు ఎలాంటి విచారణ చేయకపోవడంతో సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిరసన చేపట్టామని అన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కి మరొకసారి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.సిరిసిల్ల కొత్తచెరువు నాలాల ఆక్రమణపై శాంతినగర్ ప్రధాన రహదారి ఆక్రమణలపై విచారణ జరిపి బాధ్యులైన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్టియు న్యూ కార్యవర్గ సభ్యులు కొంపల్లి విజయ్ కుమార్,తడుక రాములు,గుజ్జ దేవదాస్,ఏ.సత్తయ్య,శ్రీధర్లు పాల్గొన్నారు.

## నేడే శ్రీశాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం

**సూర్య సిరిసిల్ల టౌన్**

భారతదేశంలో తిరుమల క్షేత్రం అంతటి స్థాయి గల సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో అత్యంత ముఖ్యమైన ఘట్టం రథోత్సవ వేడుకలకు సర్వం సిద్ధమైంది.ఎనిమిది వందల సంవత్సరాల చరిత్ర కలిగిన సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు రథోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరగనున్నాయి.ఇట్టి రథోత్సవం వేడుకలకు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.ఉత్తర భారత దేశంలో అతిపెద్ద వ్రతం సిరిసిల్లలో జరుగునటు వంటి వేడుకలను తిలగించేందుకు సిరిసిల్ల పట్టణం,చుట్టుపక్కల గ్రామాలతో పాటు ఇతర జిల్లాల నుండి భక్తులు భారీగా తరలివస్తారు. ఇంతటి ప్రాశస్తం కలిగిన రథోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.రథం పైకి ఎక్కడానికి మెట్లను అమర్చారు.మరోవైపు స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సామ్యానాలు ,భారీకేడ్లు,టెంట్లను ఏర్పాటు చేశారు.మరోవైపు నీటి సౌకర్యం వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు.నేడు ఉదయం నుండి ఒంటిగంట కు రథం ముందు రత హెూమం,పూర్ణాహుతి, ఆరాధన సేవా తదితర కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని మేళా తాళాలతో రథంపై ప్రతిష్టించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమాచారి తెలిపారు.తెల్లవారి వేకువజామున నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు రథంపై స్వామివారి దర్శనం ఉంటుందని అనంతరం అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు అతిపెద్ద వ్రతంపై మాడవీధుల గుండా ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇవ్వనట్లు వారు తెలిపారు.మరోవైపు రథోత్సవం సందర్భంగా ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో మారుతీ రావు తెలిపారు.

## నేలకొరిగిన వరి పంట...

**- అధికారులు చొరవచూపి పంట నష్ట వివరాలను సేకరించాలి**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం ఆదివారం కురిసిన భారీ వర్షానికి వీర్నపల్లి మండలంలోని పలు గ్రామాలలో చేతికోచ్చిన పంట నేలకొరిగింది. దీంతో రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేలు వెచ్చించి పంటలు సాగు చేశామని, కురిసిన భారీ వర్షానికి పంట నేలకొరిగిందని పేర్కొన్నారు. పంట దిగుబడి తక్కువ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అధికారులు చొరవచూపి పంట నష్ట వివరాలను సేకరించాలని కోరారు.

## "మా అనాధ వృద్ధాశ్రమం"లో మరో నలుగురు అబాగ్యులకు ఆశ్రయం

**- నిర్వాహకులు మల్లుగారి నర్సయ్య గౌడ్**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం కేంద్రంలోని మా అనాధ అబాగ్యుల వృదాశ్రమంలో మరో నలుగురు అనాధ అబాగ్యులకు ఆశ్రమ నిర్వాహకులు, నంది అవార్డు గ్రహిత మల్లుగారి నర్సయ్య గౌడ్ ఆశ్రయం కల్పించారు. జక్కని సత్యనారాయణ కొలనూరు అంగవైకల్యం, వేముల లక్ష్మిపతి జగిత్యాల, గాజుల లింబాద్రి  గాజుల రేణుక వృద్ధ దంపతులయినా అభాగ్యులకు వృద్ధులకు వికలాంగులకు జీవిత చరమాంకంలో సేవ చేసుకునే అదృష్టం కలిగినందుకు ఆనందంగా ఉందని నిర్వాహకులు నర్సయ్య గౌడ్ అన్నారు.

## రాజన్న సేవలో హాకీ క్రీడాకారిని యేండాల సౌందర్య

**సూర్య వేములవాడ**



శ్రీ రాజరాజేశ్వర స్వామిని సోమవారం నిజామాబాద్ జిల్లాకు చెందిన అంతర్జాతీయ హాకీ ప్లేయర్ యేండాల సౌందర్య దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ క్రీడాకారిణి సౌందర్య మాట్లాడుతూ 10 సంవత్సరాల తర్వాత గర్భగుడిలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇండియన్ రైల్వేలో ఉద్యోగం చేస్తున్నట్లు తెలిపారు. దర్శనం చాలా బాగా జరిగిందని, స్వామి వారి దర్శన భాగ్యం కల్పించిన ఆలయ అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## లైన్మెన్కు విద్యుత్ షాక్

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం ఉమ్మడి గర్జనపల్లి పాత చెరువు తండాలో లైన్మెన్కు విద్యుత్ షాక్ తగిలి తీవ్ర గాయాలయ్యాయి. పరమేశ్ అనే లైన్మెన్ కరెంట్ బిల్లులు వసూలు చేస్తున్న సమయంలో ట్రాన్స్ ఫార్మర్కు ఫీజు పోయిందని రైతులు ఫిర్యాదు చేశారు. ట్రాన్స్ ఫార్మర్కు ఫీజు వేస్తుండగా విద్యుత్ షాక్కు గురై వ్యక్తి  చేతికి తీవ్ర గాయమైంది. స్థానికులు స్పందించి విద్యుత్ సరఫరాను నిలిపి వేసి ఆస్పత్రికి తరలించారు.

## చత్రపతి శివాజీ మున్నూరు కాపు కార్యవర్గం ఏకగ్రీవం

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మున్నూరు కాపు సంఘం కార్యవర్గం ఏకగ్రీవంగా సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా వేషాల రాజేందర్, ఉపాధ్యక్షులుగా, చల్లాపురం దేవయ్య, పొన్నాల అంజయ్య, అక్క పెల్లి బాలయ్య, నాయ కాపు నరసింహులు, ప్రధాన కార్యదర్శిగా పల్లె శ్రీనివాస్, కోశాధికారిగా వేశాల రాజు, జెన్ సెక్రెటరీగా, పొన్నాల సంతు, ఆకుల ప్రశాంత్, కొట్టే బాలరాజు, సలహాదారులుగా, మునురు కాపు రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ, కూర సురేష్ మాజీ అధ్యక్షుడు పరుశరాములు వేషాల రమేష్, సత్యనారాయణ, వేషాల రామచంద్రం,చిన్న రామచంద్రంలను ఏకగ్రీవం గాఎన్నుకున్నారు. అధ్యక్షుడు మాట్లాడుతూ, సంఘం అభివృద్ధి కొరకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సామాజిక సేవే లక్ష్యం

**- అభినందనలు, విమర్శలు సహజం - సంక్షేమ పథకాల అమలుకు స్వచ్ఛంద సంస్థల సహకారం అవసరం**

**- ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**

సామాజిక సేవలే లక్ష్యంగా రోటరీ క్లబ్, ఆపి సంస్థల అనుబంధంతో పనిచేస్తున్నామని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. రోటరీ జిల్లా 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ డా ఎస్ వి రాంప్రసాద్ జగిత్యాల అధికారిక పర్యటన సందర్భంగా జిల్లా కేంద్రంలోని దరూర్ క్యాంపు జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్





కుమార్ చేతులమీదుగా వాటర్ పూరీఫైయర్ ప్లాంట్‌ను రోటరీ క్లబ్ – ఆపి ఆధ్వర్యంలో అందజేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు తోడుగా స్వచ్ఛంద సంస్థల సహకారం ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందులో భాగంగానే జగిత్యాల ప్రాంత ప్రజలకు అవసరమైన రీతిలో అనేక సామాజిక కార్యక్రమాలను గత నాలుగు దశాబ్దాలనుండి నిర్వహిస్తున్నామన్నారు. స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సామాజిక కార్యక్రమాలపట్ల ఎన్ని విమర్శలు, ఎన్ని అభినందనలు వచ్చినా, అవేవీ పట్టించుకోకుండా, అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, శాసన సభ్యుడిగా, రొటేరియన్‌గా తమవంతు బాధ్యతలను నిర్వర్తిస్తున్నామని వివరించారు. రోటరీ జిల్లా 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ డా ఎస్ వి రాంప్రసాద్ మాట్లాడుతూ, అంతర్జాతీయ సంస్థ రోటరీ ద్వారా నిర్వహిస్తున్న సామాజిక్కా కార్యక్రమాల్లో ప్రధానంగా, పల్స్ పోలీస్ కార్యక్రమం అని వివరించారు. ఈకార్యక్రమంలో రోటరీ జిల్లా 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. ఎస్ వి రాంప్రసాద్‌తోపాటుగా రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మంచాల కృష్ణ, అధ్యక్షులు చారీ, సెక్రటరీ ఎన్. రాజు, పూర్వ అధ్యక్షులు సిరిసిల్ల శ్రీనివాస్, కొత్త ప్రతాప్, పి.సాగర్, సూర్యం, సభ్యులు సురేందర్ రావు, కాశీరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్ నాథ్ రెడ్డి, పి ఆర్ టీ యూ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు నష్టపోతున్నారు

**- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ - మక్కా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి**

**సూర్య మెట్‌పల్లి**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత రైతులకు నష్టం జరుగుతుంది తప్ప లాభం మాత్రం జరగడం లేదని.కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు నష్టపోతున్నారని. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వలన దళారులు రైతులను నిండా ముంచుతున్నారని. మక్కా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింటాల్ కు 2800 రూపాయలు చెల్లించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో



విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని. రైతులకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉందన్నారు. మొక్క జొన్న కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వలన ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేయడంతో రైతులు సుమారు వెయ్యి రూపాయల చొప్పున నష్టపోతున్నారని అన్నారు. వర్షాలు కురుస్తున్నందున మొక్కజొన్న నిలువచేసే స్థలాలు లేకపోవడంతో వర్షానికి తడిచి చేతికొచ్చిన పంటకు మొలకలు వస్తున్నాయని అన్నారు. రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు నెరవేర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని లేనిపక్షంలో రైతులను ఏకం చేసి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా బిఆర్ఎస్ పోకడ కొనసాగుతుంది

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా బిఆర్ఎస్ పోకడ కొనసాగుతుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి విమర్శించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2014 నుండి 2023 వరకు స్వేచ్ఛ సమానత్వం కరువై, నిర్బంధం తీవ్రతరం కావడం, టీఆర్ఎస్ నియంతృత్వ పోకడతో ప్రజలు మార్పు కోరుకొని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో రాష్ట్రంలో ప్రజాస్వామ్యయుత వాతావరణం నెలకొన్నప్పటికి జగిత్యాలలో మాత్రం బీఆర్ ఎస్ పోకడ కొనసాగుతోందన్నారు. పోలీస్ యంత్రాంగం కాంగ్రెస్ కార్యకర్తల



పై తప్పుడు కేసులు నమోదు చేసిన పోకడ ఇంకా కొనసాగుతోంది అన్నారు. బీఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ కార్యకర్తలపై దౌర్జన్యం జరిగింది అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నప్పటికీ అదే దౌర్జన్యం కొనసాగుతోంది.బీఆర్ఎస్ పాలనలో 2023లో గ్రామ పంచాయతీ ఆవరణలో ఇద్దరు బండ రాళ్లతో కొట్టుకున్నారని కాంగ్రెస్ కార్యకర్తపై 307, బీఆర్ఎస్ 324 కేసు నమోదు చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ రాజ్యం నడుస్తుందా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రక్షణ లేకపోతే ఎవరికి రక్షణ కల్పిస్తుంది అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందా బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఉందా. నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని డీఎస్పీ, సీఐ, ఎస్సైకి దృష్టికి తీసుకెళ్లిన, జగిత్యాలలో సంఘటనలను డీజిపి దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ సమావేశంలో నాయకులు బండ శంకర్, ఎంఏ భారీ, ధర రమేష్, గాజేంగి నందయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**సూర్య ధర్మపురి**

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన ధర్మపురి మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నక్కల పేట గ్రామానికి చెందిన బగ్గి లక్ష్మి (50)అనే మహిళ ఆదివారం సాయంత్రం 5:30 గంటల సమయంలో నక్కల పేట గ్రామంలో రోడ్డు మీద నడుచుకుంటూ వెళుతుండగా బుగ్గారం గ్రామానికి చెందిన భారత రాజశేఖర్ అనే వ్యక్తి ధర్మపురి నుండి దోనూర్ వైపు తన యొక్క కారును అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ మహిళను వెనుక నుండి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో లక్ష్మీ తల, చేతులు కాళ్లకు తీవ్రమైన గాయాలు కాగా హుటాహుటిన జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సాయంత్రం 6:50 గంటలకు చికిత్స పొందుతూ లక్ష్మీ మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి కోడలు బగ్గి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయకుమార్ తెలిపారు.

# ప్రతిభను అభినందించిన సంజయ్ కుమార్

**సూర్య సారంగాపూర్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో సారంగాపూర్ మండలంలోని అర్పపల్లి గ్రామానికి చెందిన దొంగరి రాజు షైనీల కూతురు దొంగరి ప్రతిభ సివిల్ డిఎస్పీగా ఉద్యోగం సాధించగా సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. సారంగాపూర్ మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్,ఉదయ్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

# క్రమశిక్షణతో ఎన్నికలు నిర్వహించాలి

**- కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాలలోని ఎస్కేఎన్ఆర్ డిగ్రీ కాలేజ్‌లో సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులకు నామినేషన్ పత్రాలకు సంబంధించి ఆర్వో, ఏఆర్వోలకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి స్థానిక ఎన్నికల్లో ఎలాంటి లోటుపాట్లు జరుగకుండా, నిబద్ధతతో, క్రమశిక్షణతో ఎన్నికలు నిర్వహించాలని అందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. రాజాగౌడ్, సంబంధిత అధికారులు, ఆర్వో, ఏఆర్వోలు పాల్గొన్నారు.

# బెస్ట్ అవలెబుల్ స్కూల్‌లో విద్యార్థులను బయటకు పంపితే ఈ శాఖ మంత్రి స్పందించరా?

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని జరిగిన ఈ ఘటనపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బెస్ట్ అవై లబుల్ స్కూల్ పథకంలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం బయ టకు పంపివేయడం ఎంతో బాధాకరమని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థులు నిరుపేద ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారని, ప్రభుత్వం చెల్లిం చాల్సిన బకాయిలు ఆలస్యమవడంతో స్కూల్ యాజమాన్యం బయటకు పంపిందని అన్నారు.ప్రభుత్వం వైఫల్యం అని ఆరోపించారు, ప్రస్తుతం ఈ శాఖ మంత్రిగా ఉన్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎందుకు చర్యలు తీసుకోవ డంలేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గురుకుల పాఠశాలలు, బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతోంది, ఇది నిరుపేద విద్యార్థులకు నష్టం కలిగించే చర్య అని అన్నారు.కెసిఆర్ ప్రభు త్వం కాలంలో ఈ పథకం ద్వారా పేద విద్యార్థులకు ప్రైవేట్ స్కూల్‌లలో ఉచిత విద్య, వసతి,ఫీజు చెల్లింపులు అందజేయబడేవని,డే స్కాలర్ విద్యార్థికి 28,000, రెసిడెన్షియల్ విద్యార్థికి 42,000 చొప్పున ప్రతి విద్యా సంవత్సరానికి విడతల వారీగా చెల్లించేవారని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని విద్యార్థులను మళ్లీ స్కూల్స్‌లో చేర్చాలని, ఈ సమస్య పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.

# పాత కక్షలతో హత్య యత్నం

**సూర్య కోరుట్ల రూరల్**

శనివారంఅర్ధరాత్రి పైడిమడుగు గ్రామంలో తలారి వినయ్ అలియాస్ వినీత్ అను వ్యక్తి దుంపల రాజేష్ అనే వ్యక్తితో గత పాత గొడవలు మనసులో పెట్టుకొని నిన్న అర్ధరాత్రి పైడిమడుగు లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఒంటరిగా ఉన్న దుంపల రాజేష్‌ని, చంపాలనే ఉద్దేశంతో ఉద్దేశంతో, తన పక్కనే ఉన్న బీరు సీసాను పగలగొట్టి, దుంపల రాజేష్ మెడ పైన బీర్ సీసా గాజుతో కోయగా, తీవ్ర రక్తస్రావం అయిన రాజేష్‌ని ప్రభుత్వాసుపత్రి జగిత్యాలకి తరలించారు.కాగా దుంపల రాజేష్ తండ్రి గంగ నరసయ్య ఫిర్యాదు మేరకు తలారి వినయ్ అలియాస్ వినీత్ పై హత్యా ప్రయత్నం కింద కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నామని ఎస్సై ఎం.చిరంజీవి తెలిపారు.

# యూనియన్ మెంబర్ షిప్‌ను ప్రారంభించిన మడ్డి ఎల్లాగౌడ్

**సూర్య-గోదావరిఖని**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో కార్మికుల హక్కులు, సదుపాయాల సాధన కోసం కొట్లాడిన ఏకైక యూనియన్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అని, మరింతగా యూనియన్ బలోపేతానికి కార్మికులు మెంబర్ షిప్ చేయాలని ఆ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ కార్మికులను కోరారు. ఈ మేరకు సోమవారం ఇక్కడి జిడికె-1 బొగ్గు గనిలో ఏఐటియుసి యూనియన్ కు మెంబర్ షిప్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్లా గౌడ్ మాట్లాడుతూ సింగరేణిలో కార్మికుల సంక్షేమం, హక్కుల సాధనతో పాటు సంస్థ పరిరక్షణ కోసం గత ఎనిమిది దశాబ్దాలుగా అనేక మంది తమ నేతలు ప్రాణాలను సైతం



లెక్కచేయకుండా పోరాటాలు చేసిన సందర్భాలను ఆయన గుర్తు చేశారు. ఎలాంటి అధికారిక పదవులు లేకున్నా, ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కార్మికుల అండతో పోరాటాలు, సమ్మెలు చేసి హక్కులు సాధించిన చరిత్ర ఏఐటియుసికి ఉందని ఆయన చెప్పుకొచ్చారు. సింగరేణిలో ఏఐటియుసి గుర్తింపు సంఘంగా ఏడవ సారి గెలిచిన తరువాత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం యాజమాన్యంతో నిరంతరం చర్చలు జరిపి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. గత ఎనిమిది దశాబ్దాలుగా కార్మిక వర్గం ఇచ్చిన సభ్యత్వంతో యూనియన్‌ను బలోపేతం చేయడం జరుగుతుందని, యూనియన్‌ను మరింత బలోపేతం చేసేందుకు సింగరేణి కార్మికులు ఏఐటియుసికి అధిక సంఖ్యలో మెంబర్ షిప్ అందించాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, నాయకులు కలవేణి రాజేష్, కొరిమి శ్రావణ్ కుమార్, సమ్మయ్య, నగేష్, వెంకటేష్, ఎర్రగొల్ల చేరాలు, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత శోభాయాత్ర

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుభాష్ నగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత శోభా యాత్ర ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా నవరాత్రి ఉత్సవాల నిర్వహించి శోభా యాత్ర పెద్ద ఎత్తున నిర్వహించారు. కోలాటాలు మరియు వివిధ నృత్యాలు నడుమ నిమజ్జనాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున బాగా భజంత్రీలు డిజె సౌండ్‌ల మధ్య వేలాది మంది భక్తుల రాకతో కమాన్‌పూర్ సందడి నెలకొంది. వివిధ రంగురంగుల విద్యుత్ దీపాలతో పాటు ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. దుర్గామాత శోభాయమానం కన్నుల పండుగ జరిగింది. దుర్గామాత వద్ద ముందుగా పూజలు నిర్వహించి అనంతరం ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసి వాహనంలో కమాన్ పూర్ మండల కేంద్రంలోని వాడవాడలో ఊరేగింపు నిర్వహించారు. హద్దులు ఎదురుగా వచ్చే అమ్మవారికి టెంకాయ సమర్పించారు. అర్ధరాత్రి వరకు కొనసాగింది. ఊరేగింపు అనంతరం మంథని గోదావరి నదికి తీసుకెళ్లి అమ్మవారిని నిమజ్జనం చేశారు. అలాగే సుభాష్ యూత్ ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులను సన్మానించారు.

**- దుమ్మురేపిన ఉప్పల్ బాలు**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని దుర్గ మాత నిమజ్జనానికి ప్రముఖ యూట్యూబర్ ఉప్పల్ బాలుతో పాటు ఆయుష్ హాజరయ్యారు. వారు బోనంకొండ నెత్తిపై పెట్టుకుని డ్యాన్స్ నిర్వహించారు. మహిళలు ఉప్పల్ బాలుతో పాటు ఆయుష్‌తో కలిసి వృత్యాలు నిర్వహించారు. వీరిద్దరి నృత్యాలు దుమ్ము రేపాయి. కాగా యువత ఉప్పల్ బాలుతో సెల్ఫీ దిగేందుకు పోటీపడ్డారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ లైన్స్ క్లబ్ చైర్మన్ సాన రామకృషా ్ణరెడ్డి చేతుల మీదుగా బియ్యం సోమవారం అందజేశారు. ఇటీవల నాగారం గ్రామానికి చెందిన అగ్గిమల్ల శ్రీనివాస్



మృతి చెందగా దశదిన రోజు అనగా సోమవారం 25 కిలోల బియ్యంతో పాటు 1000 రూపాయల నగదును వారి కుటుంబ సభ్యులకు రామకృషా ్ణరెడ్డి అందజేశారు. పీఎం అందజేసిన సాన రామకృష్ణారెడ్డికి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్క చంద్రమౌళి, అగ్గిమల్ల సది, చొప్పదండి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూఇండియా పార్టీకి షోకాజ్ నోటీస్ జారీ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

న్యూఇండియా పార్టీకి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి షోకాజ్ నోటీసు జారీ చేసినట్టు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష సోమవారం తెలిపారు. భారత రాజ్యాంగం ప్రకారం 324, ప్రజా ప్రతినిధి చట్టం 1951, సెక్షన్ 29-ఎ ప్రకారం రిజిస్టర్డ్ పార్టీ విధిగా నియామక ఆడిట్ అకౌంట్స్ సమర్పించాలని, అయితే న్యూఇండియా పార్టీ 2021-22, 2022-23, 2023-24 సంవత్సరాల ఆడిట్ అకౌంట్స్ వివరాలను సమర్పించకపోవడం వల్ల షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగిందన్నారు. ప్రతి పార్టీ వార్షిక ఆడిట్ అకౌంట్స్ రిపోర్ట్, ఎన్నికల ఖర్చులకు సంబంధించిన వివరాలను ప్రతియేటా సమర్పించడం తప్పనిసరి అని, సమర్పించకపోయిన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా షోకాజ్ నోటీసును ఇచ్చామని, పార్టీ అధికారి లేదా ప్రతినిధి నిర్దిష్ట సమయం లోపు సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. తమ సమాధానం ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని, స్పందించకపోతే గుర్తింపు రద్దు చేసే అవకాశముందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటి వరకు వివరణ ఇవ్వకుండా వున్న ప్రకటనలను దృష్టిలో పెట్టుకుని న్యూఇండియా పార్టీకి ఈ షోకాజ్ నోటీసు జారీ చేయబడిందన్నారు. పార్టీ గుర్తింపునకు సంబంధించిన వివరణకు తదుపరి దశల్లో తగిన చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు.

## మంత్రి ఆశీస్సులతో సర్పంచ్ గా బరిలో ఉంటా

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశీస్సులతో సర్పంచ్‌గా బరిలో ఉంటా అని మాజీ విఆర్వో ప్రస్తుత కాంగ్రెస్ నాయకులు నడిపెల్లి రాజేశ్వరరావు అన్నారు. రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన నడిపెల్లి రాజేశ్వరరావు అందరికి సుపరిచితుడే. గత రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి తాను ఈ ఎన్నికల్లో సర్పంచ్ గా బరిలో ఉంటానని తెలిపారు. దీంతో మంత్రి శ్రీధర్ బాబు సైతం సానుకూలంగా స్పందించినట్లు రాజేశ్వరరావు తెలిపారు. కాగా ఇప్పటికే గ్రామంలో రాజేశ్వరరావు ప్రజలతో మమేకమై తిరుగుతూ ప్రచారం నిర్వహించుకోవడం జరుగుతుంది. అలాగైనా గెలిచి ప్రజలకు సేవలు చేయాలని ఉద్దేశం తోనే సర్పంచ్ బరిలో ఉంటున్నానని రాజేశ్వరరావు పేర్కొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని నిప్పంటించి ఆహుతి చేసిన వారిపై కఠినంగా శిక్షించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిత్తూరు జిల్లా వెదుకుప్పం మండలం దేవలంపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని నిప్పంటించి ఆహుతి చేసిన దుండగులపై కఠిన శిక్ష విధించాలని సింగరేణి ఉద్యోగుల ఎస్సీ, ఎస్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, అంబేద్కర్ గ్రహీత ఇరుగురాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని కొందరు దుండగులు నిప్పంటించి ధ్వంసం చేసిన వారిపై కఠినంగా శిక్షించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పగడ్బందీగా కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.

## పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**సూర్య ఎలిగేడు**



లలితపల్లి,దూళికట్ట గ్రామాలలో ఆదివారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి నేలకు ఒరిగిన వరి పంటలను వ్యవసాయాధికారులు పరిశీలించారు. రైతులు పొలంలో నీటిని పూర్తిగా తీసివేసి ఉప్పునీటి ద్రావణాన్ని, లీటర్ నీటికి 50 గ్రాముల ఉప్పును కలిపి పిచికారి చేసుకున్నట్లయితే ఎటువంటి మొలకలు, రంగు మారడం జరగకుండా అరికట్టవచ్చున్నారు. ఇందులో మండల వ్యవసాయ అధికారి ఎం.ఉమాపతి, ఏఈవోలు సురేష్, శరణ్య, రైతులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి ఖండన

**సూర్య-పెద్దపల్లి రూరల్**

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై దాడి ప్రయత్నాన్ని టిఎస్ యుటిఎఫ్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే.కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి కే.లక్ష్మణ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల దురహంకారం,మత అసహనమూ నేడు దేశమంతటా రాజ్యమేలుతున్నాయని తెలిపారు. రాజ్యాంగం పట్ల, ప్రజాస్వామ్యం పట్ల, న్యాయవ్యవస్థ పట్ల ఏమాత్రం గౌరవం లేని అనాగరిక, అసాంఘిక శక్తులు విచ్చలవిడిగా విజృంభిస్తున్నాయని అన్నారు. వీటిని కట్టడి చేయాల్సిన పాలకులు ప్రత్యక్షంగానో పరోక్షంగానో వారిని ప్రోత్సహిస్తూ ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. సిజెఐపై దాడికి ప్రయత్నించిన అడ్వకేట్‌ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## రైల్వే అధికారులకు వినతి

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని అండర్ గ్రౌండ్ అసంపూర్తి నిర్మాణం, అండర్ బ్రిడ్జిలో నీటి సమస్య పరిష్కారం కోసం రామగుండ రైల్వే అధికారులకు కార్యాలయంలో కలసి వినతి పత్రం అందజేశారు. 37 గేటు స్థానంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం, వర్ష కాలం తాత్కాలిక గేటు ఓపెన్, రైల్వే స్టేషన్‌కి దారి పునరుద్ధరణ, అసంపూర్తిగా ఉన్న అండర్ గ్రౌండ్‌కి సౌకర్యాలు కల్పించిని పూర్తి చేయాలని పలు సమస్యలు విన్నవించారు. ఈ కార్యక్రమంలో బాలసాని క్రాంతి లెనిన్, కళావేన మహేష్, కళావేన అనిల్, భూషణవేణి అజయ్, కళావేన తరుణ్‌లు పాల్గొన్నారు.

## ఎస్.జి.ఎఫ్ పెద్దపెల్లి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

ఈనెల 8న ఎస్ జి ఎఫ్ అథ్లెటిక్స్ అండర్ 14,అండర్ 17 బాల బాలికలకు జిల్లాస్థాయి ఎంపిక పోటీలు పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు పెద్దపెల్లి జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ కనుకుంట్ల లక్ష్మణ్ తెలిపారు. ఇందులో పాల్గొను క్రీడాకారులు తమ ఎలిజిబిలిటీ ఫామ్‌తో పాటు ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయాలని తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో రోజుల జైలు శిక్ష

**- రామగుండం ట్రాఫిక్ సిఐ బి. రాజేశ్వర్ రావు**

**సూర్య-గోదావరిఖని**



మద్యం సేవించి వాహనం నడుపుతున్న ఓ ఆటో డ్రైవర్ రెండవ మారు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడడంతో సోమవారం గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ అతనికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు రామగుండం ట్రాఫిక్ సీఐ ఆర్.రాజేశ్వర్ రావు తెలిపారు. తమ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 11 మందిని మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా పదిమందికి రూ.20 వేలు జరిమానా విధించగా, ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్న వ్యక్తి రెండవ మారు పట్టుబడగా అతనికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు చెప్పారు. శిక్ష పడ్డ ఆటో డ్రైవర్‌ను కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగిందని సీఐ తెలిపారు.

# ఆరు గ్యారెంటీ పథకాల బాకీ తీర్చమనాలే...

### - బాకీ తీర్చాకే ఓట్లు అడగమనండి - మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

అధికారం కోసం ఆరు గ్యారెంటీలు, 420హమీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు 22 నెలల బాకీ పడిందని, గ్యారెంటీ పథకాల బాకీ తీర్చాలని కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సోమవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బాకీకార్డును గడపగడపకు అందిస్తూ అవగాహన కల్పించారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతామంటూ 22 నెలలైనా ఒక్క హామీ నెరవేర్చకుండా మోసం చేశారన్నారు. వృద్ధులకు వికలాంగులకు పించన్‌లు, మహిళ



లకు రూ.2500లతో పాటు తులం బంగారం ఇలా అనేకం బాకీ పడ్డారని గుర్తు చేశారు. ఆనాడు ఎన్నికల సమయంలో ఇంటింటికి గ్యారెంటీ కార్డులు ఇస్తూ ఇవి ఉంటేనే పథకాలు వర్తిస్తామని నాయకులు ప్రచారం చేశారని, మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను బాకీపై ప్రశ్నించాలని అన్నారు. గ్యారెంటీ కార్డులో ఉన్న పథకాలను అమలు చేయడంతో పాటు 22 నెలల బాకీని తీర్చిన తర్వాతనే ఓట్ల కోసం రావాలని నిలదీయాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ మాయ మాటలు వింటే మరోసారి మోసం పోయి గోసపడుతామని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శంకేశి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, టిబిజికెఎస్ ఆర్జీ-3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య, వేగోళపు మల్లయ్య, ఈసంపల్లి రమేష్, మొసలి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి ఖిల్లాలో 210 ఎకరాల భూసేకరణకు అవార్డు విచారణ

### - పాల్గొన్న మంథని ఆర్డీవో, రామగిరి తహసీల్దార్

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగిరి ఖిల్లా మేడిపల్లి గ్రామ శివారులోని ప్రభుత్వ పట్టా భూములపై సోమవారం అవార్డు విచారణ జరిగింది. మంథని ఆర్డీఓ భూసేకరణ,అధికారి కాసబోయిన సురేష్, రామగిరి తహసీల్దార్ పర్నంది సుమన్ లు పాల్గొన్నారు. మేడిపల్లి గ్రామం లో ఎ. 210-27 గుం.ల భూమికి సంబంధించి రామగిరి తహశీల్దార్ కార్యాలయం వద్ద విచారణ కొనసాగింది. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ప్రొ. %+%1/2042/2024, తేదీ: 29.08.2025 క్రమము అవార్డు విచారణ చేశారు. షెడ్యూల్ క్రమము నోటీసు వెలువడిన తేదీ నుంచి (30) దినములలో మీకు సంబంధించిన డాక్యుమెంట్ల యుక్తముగా హక్కుదారులు, భూమిలో ప్రమేయం ఉన్నవారు, స్వయంగా గాని, ప్రతినిధి ద్వారా గానీ, లాయర్ ద్వారా గానీ హాజరు కావలని గతంలో కోరగా భారీగా



నిర్వాసితులు హాజరయ్యారు. సదరు భూమిపై తమకు ఏ విధంగా హక్కులు ఉన్నవి, ఎంత పరిహారం రావలసినది అను విషయములో అర్హులైన వారంతా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే సెక్షన్ 20 కింద చేపట్టిన భూమి కొలతలకు సంబంధించి తమకు గల అభ్యంతరములు తెలుసుకోవచ్చునని కోరగా పలువురు అభ్యంతరాలు అందించారు. విచారణ పూర్తి అయిన తర్వాత తదుపరి అవార్డు ప్రకటించబడును. గడువులోగా అవార్డు విచారణకు రాని వారి యొక్క నష్టపరిహారం కార్యాలయ రికార్డు క్రమము భూసేకరణ పునరుపాది, పునరావాస కల్పనలకు పారదర్శకత, హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము 2013 (చట్టం నెం. 30/2013) క్రమము అవార్డు ప్రకటించబడునని ఆర్డీఓ సురేష్ తెలిపారు. మేడిపల్లి శివారులోని ఈ కింద పొందుపరిచిన సర్వే నెంబర్లలో పట్టా, ప్రభుత్వ భూములను తీసుకోవడానికి ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేయడం, అన్నీ కార్యాలయాల వద్ద బోర్డులపై అతికించడం జరిగిందని ఆయన తెలిపారు. భూమి కోల్పోయే వారు అందించిన దరఖాస్తులను స్వీకరించారు. త్వరలో విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ఎస్సై శ్రీనివాస్ మహిళా ఎస్సై పురుషోత్తమ దివ్య పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్ సురేష్, ఆర్ ఐ కే.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోనరావుపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా దేవారెడ్డి

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా రొక్కం దేవారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా మల్యాల ప్రసాద్,ప్రధాన కార్యదర్శిగా జొన్నల రాజేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల నూతన ప్రెస్ క్లబ్ ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకు



న్నారు.అధ్యక్షులుగా రొక్కం దేవారెడ్డి,గౌరవ అధ్యక్షులుగా మల్యాల ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా జొన్నల రాజేందర్, ఉపాధ్యక్షులుగా కస్తూరి తిరుపతి రెడ్డి,దుంపటి నాగరాజు,గొర్రె సుధాకర్, ఎల్లె శ్రీనివాస్,ముఖ్య సలహాదారు దప్పుల కరుణాకర్, కోశాధికారిగా తాళ్లపల్లి దిలీప్, సంయుక్త కార్యదర్శి దండు దేవేందర్,గండి నరేష్,కార్యవర్గసభ్యులు తడుక శ్రీనివాస్,దప్పుల నరేష్, ఎర్రవెల్లి నరేష్,మందల సంజీవ్,సాసర్ల గంగాధర్, పర్శరాములు, తాళ్లపల్లి శ్రీకాంత్,సాసాల సురేష్, మిర్యాల కిషన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు ప్రెస్ క్లబ్ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. అదేవిధంగా మండలంలో అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజలు మాకు సహకారం చేయాలని కోరారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్యల వారధిగా పని చేస్తున్న హార్వులైన విలేఖర్లకు ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్ ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అయన కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికల సన్నహక సమావేశంలో పాల్గొన్న విప్

### - చందుర్తి గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డా అని మరోసారి నిరూపించాలి

**సూర్య, చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేసి చందుర్తి గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డ అని మరోమారు నిరూపించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం చందుర్తి మండల కేంద్రంలో పెరిక కమ్యూనిటి హాల్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్యకర్తలకు స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పలు సూచనలను దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మండల గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## గంగాధరలో విద్యుత్ వినియోగదారుల సదస్సు..

**సూర్య, రామడుగు**

గంగాధర సబ్ డివిజన్ పరిధి లోని గంగాధర ఆచంపల్లి గుండి చొప్పదండి ఆర్నకొండ సెక్షన్స్ గుండి సబ్ స్టేషన్ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పరచినట్లు టిజి ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్పర్సన్ వేణుగోపాల్ తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చటం వోల్టేజి హెచ్చుతగ్గులు డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల లోపాలు ఉన్న మీటర్లు మ్మార్చడం నూతన సర్వీసుల మంజురుఅదనపు లోడ్ క్రమబద్ధీకరణ సర్వీసు పేరు మార్పు వాడకానికన్న హెచ్చు మొత్తంలో గల బిల్లులు కేటగిరి మార్పు సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని -తెలిపారు. ఈ ఫిర్యాదులు ఉదయం గం.10.30 నుండి మధ్యాహ్నం గం.1.00వరకు స్వీకరించబడునవి అన్నారు.విద్యుత్ వినియోగదారులు అవకాశాన్ని వినియోగించుకోవాలని చైర్పర్సన్ వేణుగోపాల్. 8712481311, K. టెక్నికల్ నెంబర్ రమేష్ Cell No. 8712481314 ఎన్ దేవేందర్ (Member-Finance, Cell No. 8712481316, ఇండిపెండెంట్ నెంబర్ ఎం రామారావు Cell No. 8712481485 కోరారు.

## ఈనెల 9న హుండీ లెక్కింపు

**సూర్య, సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు ఈనెల 9 గురువారం రోజున ఉదయం 10 గంటలకు లెక్కించుటకు దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు నిర్ణయించడం జరిగిందని ఆలయ ఈవో మారుతి రావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## నిత్యావసర సరుకులు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్పూర్ మండలం పేరపల్లి గ్రామంలోని పేద కుటుంబానికి చెందిన గీత కార్మికుడు దూలం సంపత్ గౌడ్ ఇటీవల ఈత చెట్టు పై నుంచి పడిపోవడం వల్ల కుడికాలు విరిగిన విష




యం పలు న్యూస్ పేపర్ల ద్వారా తెలుసుకున్న సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి ఆదేశాల మేరకు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సంపత్ ను పరామర్శించి రూ.3000/- ఆర్థిక సహాయం ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఇటీవల నాగారం గ్రామానికి చెందిన అగ్గిమల్ల శ్రీనివాస్ దశదిన కర్మ జరుగనున్న కారణంగా వాళ్ళ కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యం సుందరం ఫౌండేషన్ సహకారంతో అందజేశారు. గతంలో అంత్యక్రియల నిమిత్తం రూ.2000/- ఫౌండేషన్ సభ్యులు అందజేయడం జరిగింది. బాపూజీ నగర్ లో నివసిస్తున్న కోటగిరి లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించడంతో బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు సుందరం ఫౌండేషన్ సహకారంతో అందజేయడం జరిగింది. సహకారం అందించిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామికి, అలాగే సాయం అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులకు బాధితుల కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ ప్రెసిడెంట్ బోనాల మల్లయ్య, వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్ సభ్యులు చెన్నోజు చంద్రశేఖర్, దండె తిరుపతి, కుక్క ప్రసాద్, పొన్నం శ్రీ రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ జెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్‌ను కలిసిన కోల్ మూమెంట్ డైరెక్టర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఏపీ జెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. నాగలక్ష్మిని సోమవారం సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) & చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్ విజయవాడలోని విద్యుత్ సౌధా కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పలు విషయాలపై



చర్చించారు. సింగరేణి సంస్థతో ఫ్యూయల్ సప్లై అగ్రిమెంట్ (ఎఫ్ఎస్ఏ) కుదుర్చుకోవాలని సూచించారు. తమిళనాడు జెన్కో ఇప్పటికే 4.8 ఏంటపిఎ ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత మిగిలిన ఎండ్ యూజర్ మాండేట్ లో భాగంగా, నైనీ కోల్ బ్లాక్ నుండి విటిపిఎస్, కొండపల్లి విద్యుత్ కేంద్రాల కోసం రైల్-సి-రైల్(ఆర్ఎస్ఆర్) మార్గం ద్వారా ఎక్స్-మైన్ లిఫ్టింగ్ విధానంలో బొగ్గు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సింగరేణి సంస్థకు బకాయిలుగా ఉన్న రూ.2000 కోట్ల చెల్లింపులను త్వరలోనే విడుదల చేయనున్నట్లు తెలిపారు. అదనంగా ఆర్ టిపిపి, ముదనూరు మరియు విటిపిఎస్, కొండపల్లి విద్యుత్ కేంద్రాలకు రోజుకు 4 రేకులు జి-9 గ్రేడ్ బొగ్గు సరఫరా చేయాలని జెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. నాగలక్ష్మి తెలిపారు.

## అంగన్వాడి కేంద్రాల్లో అన్నప్రాసన

**సూర్య, జగిత్యాల టౌన్**



జగిత్యాల పట్టణంలోని కృష్ణానగర్, మార్కండేయ నగర్ అంగన్వాడి కేంద్రాలలో సోమవారం అన్నప్రాసన, సామూహిక శ్రీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరు నెలలు దాటిన చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. గర్భవతులకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించి తీసుకోవాల్సిన పోషకాహారం, ఆరోగ్యపరమైన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దయావతి, యతీశ్వరి, ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

### గ్రీన్ ఫీల్డ్ నాగపూర్– హైదరాబాద్

# హైస్పీడ్ కారిడార్ అభివృద్ధికి డిపిఆర్

**- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్**

**- పాల్గొన్న కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రవాణా,రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సెక్రటరీ ఆధ్వర్యంలో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మహా రాష్ట్ర, తెలంగాణ రాష్ట్రంలో విజన్ 2047 లో భాగంగా జాతీయ రహదారుల మాస్టర్ ప్లాన్ కింద నాగపూర్ నుండి హైదరాబాద్ వరకు హై స్పీడ్ కారిడార్ అభివృద్ధికై డిపిఆర్ తయారీ కోసం అసిఫా



బాద్, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కరీంనగర్ జిల్లాలోని గంగాధర, రామడుగు, కొత్తపల్లి మండలాల్లోని పలు గ్రామాల మీదుగా ఈ కారిడార్ వెళ్తున్నందున డిపిఆర్ తదితర వివరాల గురించి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఆర్డీవో మహేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి - ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన సుడా చైర్మన్**

**సూర్య కరీంనగర్**

అర్హులైన లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.రేకుర్తిలోని లక్ష్మి నరసింహ కాలనీలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారుడు మహమ్మద్ అబ్దుల్లా ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారం భించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేస్తామని



రానివారు ఎవ్వరు ఆందోళన చెందవద్దని రెండో విడతలో అవకా శం వస్తుందని పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ ప్రభు త్వం డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ప్రతి హామీ నెరవేర్చాలని చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు.భూమి లేని నిరుపేదలకు గాంధీ నగర్ లోని డబుల్ బెడ్రూమ్ ఇండ్లు పూర్తి చేసి కొంత మందికైనా ఇచ్చి ఆదుకుంటామని నరేందర్ రెడ్డి అన్నారు. నూతనంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులు మొదలు పెట్టిన మహమ్మద్ అబ్దుల్లాకు శుభాకాంక్షలు తెలిపి మిఠాయి తినిపించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆస్తాపురం రమేష్,ఎండి చాంద్, ఊరడి లత, అస్తపురం తిరుమల, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, పర్వతం మల్లేశం,ఆవూరి లత,వారాల నర్సింగం, లక్కెపెల్లి మల్లేశం, మ్యాక శ్రీనివాస్,దుబ్బుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.జి.ఎఫ్. రాష్ట్ర స్థాయి బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

**సూర్య కరీంనగర్**



స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలోని ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు అర్హత సాధించారని పాఠ శాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు. ఇటీవల కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో జిల్లా ఎస్.జి.ఎఫ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఎస్.జి.ఎఫ్ అండర్ 17 బాలబాలికల బాక్సింగ్ చాంపియన్షిప్ పోటీలలో పారమిత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎమ్. తనుశ్రీ 54-57 కిలోల విభాగంలో, పదవ తరగతి చదువుతున్న పి.సిమ్రిత రెడ్డి 75-80 కిలోల విభాగంలో, జి.సాకేత్ రెడ్డి 75-80 కిలోల విభాగంలో బంగారు పథకాలను గెలుపొంది రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైనారు.రాష్ట్ర స్థాయి పాఠశాలల క్రీడా బాక్సింగ్ సమాఖ్య వారి ఆధ్వర్యంలో హన్మకొండ పట్టణంలోని జె.ఎన్ స్టేడియంలోని బాక్సింగ్ హాల్‌లో అక్టోబర్ 10.11.12 తేదీలలో నిర్వహించనున్న 69వ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా.ఇనుగంటి ప్రసాద రావు, పాఠశాల డైరెక్టర్లు, ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోద రావు, వి.యు.ఎం.ప్రసాద్,హనుమంతరావు,ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్ సమన్వయకర్త శ్రీనాథ్‌లు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థులను, బాక్సింగ్ కోచ్ ఎ.రామకృష్ణను అభినందించారు.

## ఎన్నికలకు... పోలింగ్ అధికారుల శిక్షణ

**సూర్య, వీణవంక**




ఎన్నికల నిర్వహణలో భాగంగా వీణవంక మండలంలో ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేయడానికి అవసరమైన సన్నాహాలు ఊపందుకున్నాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల షెడ్యూల్ ప్రకారం మండలంలోని ప్రెసిడింగ్ అధికారులందరికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం ఎంపిడివో కార్యాలయంలో జరిగింది. ఈ శిబిరంలో ఉపాధ్యాయులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు. ఎన్నికల నిర్వహణలో కీలకంగా పని చేయనున్న అధికారులకు ఎన్నికల నియమాలు, పోలింగ్ ప్రక్రియ, ఓట్ల లెక్కింపు, ఇతర ముఖ్య అంశాల పై స్పష్టమైన అవగాహన కల్పించడమే ఈ శిక్షణ ప్రధాన లక్ష్యం అని అన్నారు. ట్రైనర్ ఆఫ్ ట్రైనర్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ రోజున ఎదురయ్యే సవాళ్ళను ఎలా ఎదుర్కోవాలి, బ్యాలెట్ బాక్సుల నిర్వహణ, బ్యాలెట్ పేపర్లను సరైన పద్ధతిలో జారీ చేయడం వంటి అంశాలపై అధికారులకు సమగ్రంగా వివరించారు. ఈ కీలకమైన శిక్షణ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి ఎంపిడిఓ శ్రీధర్, మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) తో పాటు సూపరిండెంట్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. వీరంతా శిక్షణలో పాల్గొని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఎన్నికల సిబ్బంది ఎన్నికల ప్రక్రియ పట్ల పూర్తి అవగాహనతో పనిచేసి, విజయవంతంగా పోలింగ్ నిర్వహించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శోభారాణి పాల్గొన్నారు.



## ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో సెయింట్ జార్జ్ విద్యార్థినికి చోటు

**సూర్య కరీంనగర్**

సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల(CBSE)లో చదువుతున్నటువంటి కె.అద్వికానాథ్(6వ తరగతి) 10 సంవత్సరాల 10 నెలల పది రోజుల వయస్సుతో 1 నుండి 50 అంకెల క్యూబ్ నెంబర్లు 1 నిమిషం 52 సెకండ్లలో చెప్పి, తక్కువ సమయంలో చేసిన ఘనతగా ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్




రికార్డ్స్‌లో చోటు సంపాదించుకుంది.చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బహు చక్కనైన ప్రదర్శన కనబరిచి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించడం చాలా సంతోషకరమైన విషయం. తదుపరి అద్వికానాథ్‌ని మెడల్, సర్టిఫికెట్‌తో సత్కరించి,దీనికి ఎంతో సహకరించినటువంటి తల్లిదండ్రులను అభినందించారు.

## సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా ఫోన్ అప్పగింత

**సూర్య కరీంనగర్**



అన్నోజు శ్రీనివాస్ అనే వ్యక్తి తన ఫోన్‌ను చల్మెడ ఆనంద్ రావు హాస్పిటల్‌లో పోగొట్టుకొని రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా అట్టి ఫోన్‌ను సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా నిజామాబాద్‌లో ఉన్నదని కనుక్కొని రికవరీ చేయడం జరిగింది. సోమవారం రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి అట్టి ఫోనును సంబంధిత యజమాని అయిన శ్రీనివాస్‌కు అప్పగించారు.ఇట్టి ఫోనును రికవరీ చేయడంలో కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి అభినందించారు.

## భూభారతి దరఖాస్తులను త్వరగా పరిశీలించాలి

**సూర్య గంగాధర**



కరీంనగర్ రెవెన్యూ అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ గంగాధర మండలంలో భూభారతిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించాలని కరీంనగర్ రెవెన్యూ అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ అన్నారు. గంగాధర తహశీల్దార్ కార్యాలయమును రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్‌తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మండల పరిధిలో రెవెన్యూ సదస్సులు, భూభారతీ కార్యక్రమములో వచ్చిన దరఖాస్తుల విచారణ పురోగతి, పెండింగ్ తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించి వీలైనంత త్వరగా దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని సిబ్బందినీ ఆదేశించారు. అలాగే సాదా బైనామా దరఖాస్తులను, ప్రభుత్వ భూమి గురించి వచ్చిన దరఖాస్తుల విచారణ వేగవంతం చేయాలని ఆదేశించి రిపోర్ట్ నివేదికలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ అంబటి రజిత, నాయబ్ తహశీల్దార్ కళావతి, రెవిన్యూ అధికారులు, జిపివోలు సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యలతో ఉరేసుకుని రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ మృతి

**సూర్య, వీణవంక**



అనారోగ్య సమస్యలతో వీణవంక మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ ఉరేసుకొని మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం...వీణవంక మండలం పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన పంజాల శ్రీనివాస్ తండ్రి పంజాల మల్లయ్య హుజురాబాద్ ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ డ్రైవర్ గా పనిచేసి రిటైర్డ్ అయ్యాడని, నా తండ్రి గత 20 సంవత్సరాల నుండి షుగర్ సంబంధిత వ్యాధితో, పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉండేవాడని తెలిపారు.ఎన్ని చికిత్సలు చేయించిన తన ఆరోగ్యం కుదుటపడడం లేదని జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని చనిపోయాడని తెలిపారు. ఈ విషయంపై వీణవంక ఎస్ఐకి ఫిర్యాదు చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు.

## ఎన్నికల నిబంధనల ప్రకారం నడుచుకోవాలి

**సూర్య, హుజురాబాద్**



స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి అధికారి ఎన్నికల సంఘం రూపొందించిన నియమ, నిబంధనల ప్రకారం నడుచుకోవాలని హుజురాబాద్ ఎన్నికల సహాయ అధికారి, ఎంపిడివో తూర్పాటి సునీత అన్నారు. సోమవారం పంచాయతీ రాజ్ ఎన్నికలలో భాగంగా హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల రైతు వేదికలో హుజురాబాద్ మండలంలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు, ప్రెసిండింగ్ అధికారులకు ఎన్నికల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ట్రైనర్ ఆఫ్ ట్రైని టి. మాధవ రావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎన్నికలలో విధులు నిర్వహించే వారు ఎవరైనా నిబంధనల ప్రకారమే పని చేయాలని అన్నారు. ఎన్నికల అధికారుల విధులు, బాధ్యతల గురించి వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ బి. శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి కిరణ్, సూపరిండెంట్ వేణు గోపాల్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ అప్పగింత

**సూర్య తిమ్మాపూర్**



గత సంవత్సరం కింద పోగొట్టుకున్న ఒక మొబైల్‌ను కనుగొని బాధితులైన తిమ్మాపూర్ మండలం జూగుండ్లకు చెందిన జాల నర్సయ్యకు అప్పగించడం జరిగింది.ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే సిఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోగలరని ఎల్ఎండి కాలనీ ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

# స్థానిక సంస్థల రిజర్వేషన్లు 8న మారనున్నాయి ??

## - ఆశావహులకు అనిశ్చితి

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండల పరిధిలోని జడ్పీటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల, స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఆశావ హులు గొప్ప ఆశలు పెంచుకున్నారు. కానీ 8వ తేదిన రిజర్వేషన్ల మార్పు వారికి చుక్కెదురు కానుంది...?? జడ్పీటిసి, ఎంపిటిసి, గ్రామపంచాయతీ, సర్పంచ్, వార్డ్ సభ్యుల స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్లలో మార్పులు రానున్నట్లు సమాచారం. ఈ మార్పులు ఆశావహుల ఆశలను చెదిరేలా చేయవచ్చని, రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రభుత్వం ఈ రిజర్వేషన్ మార్పులపై ఇంకా స్పష్టమైన ప్రకటన చేయక పోవడం గందరగోళానికి కారణవ ఎవుతోంది. కొందరు ఆశావహులు ఈ మార్పుల వల్ల తమ అవకాశాలు కోల్పోతామని ఆందోళన వ్యక్తం



చేస్తున్నారు. మరి కొందరు కోర్టు తీర్పు కోసం ఎదురుచూడాలా లేక ఎన్నికల సన్నాహాలు కొనసాగించాలా అనే సందిగ్ధంలో ఉన్నారు. రిజర్వేషన్ల పై స్పష్టత లేకపోవడం వల్ల ఎన్నికల ప్రణాళికలు సిద్ధం చేసుకోలేక ఇబ్బంది పడుతున్నారు. స్థానిక రాజకీయ వాతావరణం అనిశ్చితితో కూడిన స్థితిలో ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకొని రిజర్వేషన్ వివరాలను స్పష్టంగా ప్రకటించాలని ఆశావహులు కోరుతున్నారు. ఈ ఆలస్యం ఎన్నికల ప్రక్రియను మరింత జాప్యం చేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా, సకాలంలో జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రాజకీయ కార్యకర్తలు ఈ అస్పష్టత తొలగి, స్పష్టమైన షెడ్యూల్ విడుదల కావాలని ఆకాంక్షిస్తున్నారు. ఈ మార్పులు ఎలా ఉంటాయనేది 8వ తేదినే తెలియనుంది...!! అప్పటి వరకు ఆశావహులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. స్థానిక ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, స్పష్టత కోసం అధికారులు త్వరిత చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ పరిస్థితి రాజకీయ ఉత్సాహాన్ని తగ్గించకుండా, ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని ఆశావహులు అభిప్రాయపడుతున్నారు.

# రైస్ మిల్లర్లు నిబంధనలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలి

## - జిల్లా కలెక్టర్ ఎం. హరిత - ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో జిల్లాలో వరి ధాన్యం సేకరణ, బ్యాంక్ గ్యారెంటీ, సీఎంఆర్ సరఫరా తదితర అంశాలపై జిల్లాలోని రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎం హరిత మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రైస్ మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని ఆదేశించారు. గత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 2.15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ఈ నెల మూడో వారంలో జిల్లాలో వరి కోతలు మొదలు కానున్నాయని తెలిపారు. ఈ సీజన్లో జిల్లాలో దాదాపు 2.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రానున్నదని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మిల్లులకు ధాన్యం కేటాయిస్తామని స్పష్టం చేశారు. పలువురు రైస్ మిల్లర్ల అసోసియేషన్ నుంచి సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎఫ్సీఐకి బియ్యం ఇచ్చేందుకు బెడ్స్ ఇప్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు విన్నవించగా, ప్రభుత్వ నిబంధవల ప్రకారం మిల్లర్లకు సహకరిస్తామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్, డీఎం రజిత పాల్గొన్నారు.



# ప్రధాన ఆస్పత్రిలో న్యాయ సహాయ కేంద్రం

**సూర్య కరీంనగర్**

జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ప్రవేశపెట్టిన మాదకద్రవ్యాల అవగాహన, వెల్నెస్ నావిగేషన్ పథకంలో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేష్ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో న్యాయ సహాయ కేంద్రం ని ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ మాదకద్రవ్యాల బాధితులకు,వారి కుటుంబ సభ్యులకు ఎటువంటి న్యాయసహాయమైన అందించడానికి ప్రవేశపెట్టిన పథకంలో భాగంగా న్యాయ సహాయ కేంద్రాన్ని ప్రారంభించినట్టు తెలియజేశారు.ఇట్టి న్యాయ సహాయ కేంద్రంలో ఎటువంటి న్యాయ సలహా అయినా లేదా న్యాయ సహాయమైనా అందించడానికి ఒక న్యాయవాదిని మరియు ఒక పారా లీగల్ వాలంటీర్ ను నియమించినట్టు తెలియజేశారు, మద్యానికి, మాదక ద్రవ్యాలకు బానిసలు కావద్దు అని, మద్యానికి బానిసలై జీవితాలను పాడు చేసుకోవద్దని ఆసుపత్రికి వచ్చిన రోగులకు తెలియజేశారు, ఇట్టి కార్యక్రమంలో వెంకటేష్‌తో పాటు హాస్పిటల్ పర్యవేక్షణ అధికారి వీరారెడ్డి, లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తనకు మహేష్, మానసిక రోగుల విభాగ అధిపతి అజయ్ కుమార్ఇతర వైద్యులు పాల్గొన్నారు.






# బ్రిడ్జి నిర్మాణం కొరకు స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం నుండి కరీంనగర్‌కు బ్రిడ్జి నిర్మాణం కొరకు సోమవారం మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ గన్నేరువరంలో స్థల పరిశీలన కొరకు పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గన్నేరువరం మండల ప్రజల అభీష్ట మేరకు గన్నేరువరం నుండి కరీంనగర్‌కు బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం ద్వారా గన్నేరూవరం మండలం ప్రజలకు చాలా దూరం తగ్గుతుందని అన్నారు. అదేవిధంగా చొక్కారావుపల్లి నుండి పొత్తూరు మీదుగా వెంకట్రావుపల్లి నుండి కరీంనగర్ చేరుకోవడానికి చాలా దూరం అవుతుం దని అన్నారు. అదేవిధంగా గత పది సంవత్సరాల నుంచి టిఆర్ ఎస్ ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని ఇలా ప్రజల గురించి ఆలోచించలేదని అన్నారు.సాధ్యమైనంత తొందరలో మూడు లేదా నాలుగు నెలల్లో బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన ప్రపోజల్సు పూర్తి చేసి నిర్మాణ కార్యక్రమం చేపడతామని అన్నారు.కేంద్ర ప్రభుత్వం బ్రిడ్జి సాంక్షన్ చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అతని వెంట కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి క్షేత్రంలో భక్తుల రద్దీ

**సూర్య ధర్మపురి:**

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో సోమ వారం భక్తుల రద్దీ పెరిగింది. ఆశ్వీయుజ శుద్ధ త్రయోదశిని పురస్కరించుకొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానమునకు వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ముందుగా పవిత్రమైన గోదావరి నదిలో స్నానమాచరించి తదుపరి స్థానిక దైవమైన శ్రీ యోగ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అనుబంధ దేవాలయంలో అయిన శ్రీ ఉగ్ర నరసింహ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయములను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు అన్ని విధాల వసతులు కల్పించారు.

# నిన్న గాక మొన్న వచ్చి నోళ్లకు జడ్పిటిసి టికెట్టా...?

## - వేరే పార్టీ నుండి వచ్చిన వారికి టికెట్ ఎలా ఇస్తారు..?

## - కాంగ్రెస్ జెడ్పిటిసి టికెట్ పై సీనియర్ల అసంతృప్తి

## - కేకే ముందే సీనియర్ల గుస్సా

**సూర్య గంభీరావుపేట**



నిన్న గాక మొన్న వచ్చినోళ్లకు జెడ్పిటిసి టికెట్టా..? కాంగ్రెస్ పార్టీలో జెడ్పిటిసి అభ్యర్థిగా గెలిచే వారే లేరా అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. సోమవారం మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి హాజరయ్యారు. పార్టీలో గత 20 ఏళ్లుగా పనిచేస్తే సీనియర్లను కాకుండా వేరే పార్టీ నుండి వచ్చిన వారికి జెడ్పిటిసి టికెట్ ఎలా ఇస్తారని సీనియర్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీనియర్లకు టికెట్ ఇవ్వకపోతే జడ్పీటీసీ కాంగ్రెస్ అభ్యర్థి ఎలా గెలుస్తారో చూస్తామని కేకే మహేందర్ రెడ్డి ముందు బహిరంగంగానే ధ్వజమెత్తారు.

# యూరియా పంపిణీ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

వ్యవసాయ అవసరాల కోసం రైతులకు యూరియా పంపిణీ అంశంలో అక్టోబర్ నెలాఖరు వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు యూరియా లభ్యత, పంపిణీ పై వ్యవసాయ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాటాడుతూ వ్యవసాయ అవసరాలకు యూరియా పంపిణీ సంబంధించి పిక్ డిమాండ్ సమయం ముగిసిందని, అధికారులు రిలాక్స్ కాకుండా అక్టోబర్ నెలాఖరు వరకు అప్రమత్తంగా ఉంటూ పెండింగ్ డిమాండ్‌కు రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.మన జిల్లా నుంచి స్టాకు పక్క జిల్లాలకు అక్రమంగా తరలి పోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు సజావుగా జరిగే దిశగా వ్యవసాయ శాఖ తరపు నుంచి పటిష్ట కార్యాచరణ వ్యవసాయ విస్తరణ అధికారుల వారీగా సిద్ధం చేసి పెట్టుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ సహాయ సంచాలకులు అంజనీ , శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల అధికారులకు శిక్షణ

**సూర్య, శంకరపట్నం**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం ప్రెసిడింగ్ అధికారులకు సోమవారం శంకరపట్నం మండలం కేశవపట్నంలోని రైతు వేదిక వద్ద శిక్షణ తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా శిక్షకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియలో పాటించాల్సిన నియమ, నిబంధనలు,



జాగ్రత్తల గురించి అధికారులకు వివరంగా అవగాహన కల్పించారు. ఈ శిక్షణ ద్వారా ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సమాచారాన్ని అందించినట్లు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో గోల్కొండ కృష్ణ ప్రసాద్, ఎంఈఓ ఎం. లక్ష్మీనారాయణ, ఎంపీఓ కాసగోని ప్రభాకర్, ప్రెసిడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఈ శిక్షణ ఎన్నికల పారదర్శకత, నిష్పక్షపాతాన్ని నిర్ధారించేందుకు ఉపయోగపడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన రామాజీపేట విద్యార్థులు

**సూర్య,రాయికల్**



జగిత్యాల జిల్లా స్థాయి క్రీడా పోటీలకు మండలం లోని రామాజీపేట్ జెడ్పిహెచ్ఎస్ విద్యార్థిని విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు జీ.నరేందర్ తెలిపారు.రాయికల్ మండలం రామాజీపేట్ ఉన్నత పాఠశాలలో చదువు తున్న విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ఈనెల 07 -10-2025 నుంచి 10-10-2025 వరుకు వాలీబాల్ కబడ్డీ ఖోఖో క్రీడా పోటీల్లో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు లక్ష్మీకాంతం,రమేష్,విజయ్ కుమార్,కిరణ్,రమ, యశోద,వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పొన్నం ప్రభాకర్ దళిత మంత్రిని దూషించరాదు

**- 24 గంటల్లో క్షమాపణ చెప్పాలి**

**- MRPS జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ మాదిగ డిమాండ్**

**సూర్య కరీంనగర్ టౌన్**



దళిత మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ని అసభ్య పదజా లంతో దూషించిన మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని %వీ=్రూ% జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ మాదిగ డిమాండ్ చేశారు. కరీంనగర్‌లోని %వీ=్రూ% జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ “24 గంటల్లో క్షమాపణ చెప్పకపోతే జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో నిరసనలు, 8వ తేదీన దిష్టిబొమ్మ దహనం, 9న ఇల్లు ముట్టడి కార్యక్రమాలు నిర్వహిస్తాం” అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోయిని కొమురయ్య మాదిగ, చెంచాల నవీన్ మాదిగ, తడగొండ శంకర్ మాదిగ, దండు అంజయ్య మాదిగ, కొత్తూరి రాజన్న మాదిగ, దండు వరలక్ష్మి మాదిగ, రేపాక బాబు మాదిగ, అలువాలా సంపత్ మాదిగ, కనకం నరేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పరిమితికి మించి ప్రయాణికులను వాహనాలలో ఎక్కించరాదు

**- గంగాధర ఎస్సై బి. వంశీకృష్ణ**

**సూర్య గంగాధర**

గంగాధరపోలీస్ స్టేషన్ పరిధిలో పాసెంజర్ వాహనాలు, ఆటో రిక్షాలు, ఇతర ట్రాన్స్‌పోర్ట్ వాహనాలపై పరిమితికి మించి రవాణా చేయకూడదని గంగాధర ఎస్సై బి. వంశీ కృష్ణ అన్నారు. గంగాధర మండలం మధురన గర్ ప్రధాన కూడలిలో తనిఖీ నిర్వహించి, సందర్భంగా పలు పాసెంజర్ వాహనాలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్నట్లు గుర్తిం చారు.ఇకపై ఎవరైనా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .వాహనదారులు అవసమైనా ధ్రువపత్రాలు తప్పనిసరిగా తమవద్ద ఉంచుకోవాలన్నారు. ప్రజల భద్రతను కాపాడటం, రహదారి రద్దీని నియంత్రించడం, ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయడం. పాసెంజర్ వాహనాలు సురక్షితంగా చట్టపరంగా నడిచేలా నిర్ధారించడం ఈ తనిఖీల ముఖ్య లక్ష్యం. అని తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

**- ఆటో కార్మికులను ఆదుకోవాలని నిరసన**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం ఆటోడ్రైవర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన వీర్నపల్లి మండలం అడవిపదిర గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం..అడవిపదిర ప్రజల గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ నాంపల్లి సతీష్ జీవన ఉపాధి కోసం ఆటోను కొన్నాడు. ఆటో కొనడానికి రూ ఆరు లక్షలు అప్పు తీసుకువచ్చాడు. ఆటో సరిగ్గా నడకపోవడంతో అప్పు ఇలా తీర్చాలో బెంగతో మనస్థాపానికి గురై ఇంట్లో గడ్డి మందును తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

**- ఆటో కార్మికులను ఆదుకోవాలి: అధ్యక్షుడు గొడుగు సంజీవ్**

రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆటో కార్మికులను ఆదుకోవాలని వీర్నపల్లి మండల ఆటో యూనియన్ అధ్యక్షులు గొడుగు సంజీవ్ డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం అమలు చేయడంతో.. ఆటో కార్మికులకు చేతినిండా పని లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. అప్పుల బాధతో నిరుపేద ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. ఆటో కార్మికులకు నెలకు రూ పదిహేను వేలు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట లింబాద్రి ,మల్లారపు లక్ష్మణ్ ,ఆత్మకూరి వినోద్, లచ్చయ్య, కనకయ్య, ఉన్నారు.పరామర్శ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఆటో డ్రైవర్ సతీష్ ను ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన నాయకులు

**సూర్య,రాయికల్**



మాజీ మంత్రి జీవన్ రెడ్డి చొరు వతో రామాజీపేట గ్రామానికి చెందిన ఆరెల్లి గాయత్రి కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను గ్రామ కాంగ్రెస్ నాయకులు అందిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జులా మోహన్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ హరీష్ రావు,నాయకులు రాజేశ్వర్ రావు,నారాయణ,రాములు, సుధీర్ రెడ్డి,రాజు,తిరుపతి, గౌతమ్,జల తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల నిబంధనల ప్రకారం నడుచుకోవాలి

**సూర్య, హుజురాబాద్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి అధికారి ఎన్నికల సంఘం రూపొందించిన నియమ, నిబంధనల ప్రకారం నడుచుకోవాలని హుజురాబాద్ ఎన్నికల సహాయ అధికారి, ఎంపిడివో తూర్పాటి సునీత అన్నారు. సోమవారం పంచాయతీ రాజ్ ఎన్నికలలో భాగంగా హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల రైతు వేదికలో హుజురాబాద్ మండలంలో పనిచేయు చున్న ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు, ప్రెసిండింగ్ అధికారులకు ఎన్నికల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ట్రైనర్ ఆఫ్ ట్రైని టి. మాధవ రావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎన్నికలలో విధులు నిర్వహించే వారు ఎవరైనా నిబంధనల ప్రకారమే పని చేయాలని అన్నారు. ఎన్నికల అధికారుల విధులు, బాధ్యతల గురించి వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ బి. శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి సాగి సతీష్ కుమార్, సూపరిండెంట్ వేణు గోపాల్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడిచేసిన వారిని శిక్షించాలి..

**- జాతీయ మాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం**

**సూర్య గంభీరావుపేట**



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి డిఆర్ గవాయిపై దాడికి ప్రయత్నించిన లాయర్‌ను వెంటనే బార్ కౌన్సిల్ నుండి తొలగించి మెంబర్షిప్ రద్దుచేసి అతనిపై వెంటనే ఎస్సీ ఎస్సీ అట్రసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు.గంభీరావుపేట మండల కేంద్రంలో అయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిజెఐ మీద దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ దాడి రాజ్యాంగం పై దాడిగా భావించాలని ఇలాంటి మతోన్మాదులపై దేశద్రోహం చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని చంద్రం డిమాండ్ చేశారు.

## 8న జాబ్ మేళా నిర్వహణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలోని నిరుద్యోగ యువకులకు టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ లో ఉద్యోగాలు కల్పించుటకు అక్టోబర్ 8న బుధవారం ఎంపీడీవో ఆవరణలోని టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం తెలిపారు.టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ లో కస్టమర్ సర్వీస్ అసోసియేట్ కాంటెంట్ మోడరేటర్ ,అనలిస్ట్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఈ పోస్టులకు ఏదైనా డిగ్రీ, బీటెక్ లేదా పిజీ ఉత్తీర్ణత సాధించి ఉండాలని, స్త్రీ పురుషులు దరఖాస్తు తీసుకువచ్చని, అభ్యర్థుల వయస్సు 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలని తెలిపారు.ఆసక్తి ఉన్నవారు అక్టోబర్ 8న సంబంధిత సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో పాటు రేస్ యుమ్ తీసుకొని పాత ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గల టాస్క్ సెంటర్ నందు నిర్వహించే జాబ్ మేళా లో హాజరు కావాలని మరిన్ని వివరాలకు 9059506807 నందు సంప్రదించాలని తెలిపారు.



## ఆలయ అభివృద్ధికి సత్యనారాయణ సేవలు అభినందనీయం

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని సిద్ధి రామేశ్వర ఆలయం, కన్యకా పరమేశ్వరి ఆలయంలో విధులు నిర్వహించిన టీవీ సత్యనారాయణ సేవలు అభినందనీయమని, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పురం రాజమౌళి చెప్పారు. సోమవారం ఇటీవల పదవి విరమణ చేసిన సత్యనారాయణ ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



## రూరల్ ఎమ్మెల్యేను పరామర్శించిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ

**సూర్య- బిక్కనూర్**

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డిని సోమవారం టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి పరామర్శించారు. భూపతి రెడ్డి మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని నిజామాబాద్ నగరంలో ఆయన స్వగృహానికి వెళ్లి భూపతి రెడ్డి తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మృతికి గల కారణాలను ఎమ్మెల్యే భూపతిరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్ నాయకులు ఉన్నారు.